3. పాండవ కౌరవవీరుల ద్వంద్వయుద్ధము; యుధిష్ఠిర పలాయనము ... ... 210

4. కర్ణునిం జంపునట్లు ధర్మరాజున కర్జునుడు బాస యిచ్చుట ... ... 213

5. భీముఁడు దుశ్శాసనుం జంపి, యతనియురము వ్రచ్చి నెత్తురు ద్రావుట ... ... 214

6. అర్జునుఁడు వృషసేనకర్ణులం జంపుట ... 216

## IX శల్యపర్వము.

1. పదునెనిమిదవ నాఁటి యుద్ధము శల్యుఁడు ధర్మనందనునిచేఁ బడుట ... ... 221

2. దుర్యోధనుఁ డేకాకియై పలాయితుఁడగుట ... 225

3. ద్వైపాయన హ్రదములో డాఁగిన దుర్యోధనుని ధర్మరాజు యుద్ధమునకుఁ బిల్చుట ... 228

4 భీముని గదచే దుర్యోధనుఁడు తొడలు విఱిగి నేలఁ బడుట ... ... ... 231

5. కృష్ణుఁడు కరిపురికిఁ బోయి వచ్చుట ... 235

6. అశ్వత్థామ యుత్సాహము ... . 236

## X. సౌప్తికపర్వము.

1. అశ్వత్థామ పాండవ శిబిరములో నిద్రించువారినెల్లఁ జంపుట ... ... ... 238

2. అశ్వత్థామ పాండవులచే భంగపడి, వారికిఁ దన శిరోరత్న మిచ్చుట ... ... 242

## XIII. అనుశాసనిక పర్వము.

1. గౌతమీలుబ్ధక భుజంగ మృత్యుకాల సంవాదము. 278

2. భీష్ముఁడు ధర్మరాజున కనేక హితము లుపదేశించి యతని హస్తిపురికిఁ బంపుట ... 280

3. భీష్ముఁడు పరలోక గతుఁడగుట ... 284

## XIV. ఆశ్వమేధ పర్వము.

1. వ్యాసుఁడు ధర్మరాజునకు ధనార్జనోపాయంబు దెల్పి యశ్వమేధము సేయునట్లు చెప్పుట ... 287

2. కృష్ణుఁడు ద్వారకకుఁబోయి మగిడి వచ్చుట ... 289

3. కృష్ణుఁడు పీనుఁగై పుట్టిన పరిక్షీతుని బ్రదికించుట. 290

4. అర్జునుఁడశ్వమునను గమించి రాజులనెల్ల జయించి వచ్చుట. ... ... ... 293

5. ధర్మరాజశ్వమేధయాగము నిర్విఘ్నముగా నెర వేర్చుట. ... ... ... 296

6. యాగ సమయమున నకులంబు బ్రాహ్మణులకు సక్తుప్రస్థుని చరిత్రంబు సెప్పుట. 298

## XV. ఆశ్రమ వాసపర్వము.

1. ధృతరాష్ట్రుఁడు గాంధారి కుంతీదేవులతో వనంబునకుఁబోవుట. ... ... 302

2. పాండవులు బంధుప్రజతో ధృతరాష్ట్రునొద్ద నెల నాళ్లు వసించుట. ... ... 304

3. వ్యాసమునీంద్రుఁడు ధృతరాష్ట్రాదులకు భారతరణ నిహతులైన బంధువులం జూపుట. ... 30

4. ధృతరాష్ట్ర గాంధారీ కుంతులు పరలోకగతులగుట 307

## XVI మౌసల పర్వము.


1. యాదవులెల్ల సముద్రతీరమున నొండొరులతోఁ బోరాడి చచ్చుట. ... ... 309
2. బలరామకృష్ణులు పరమపదవికిఁ జనుట. ... 311
3. అర్జునుఁడు మృతులగు యాదవుల కగ్నియిచ్చి ద్వారకావాసులఁ బంచపటి సేర్చుట. .. 312
4. అర్జునుఁడు చోరులచే భంగపడి వ్యాసునిచేఁ దెల్పఁబడుట. ... ... 314


## XVII. మహాప్రస్థానిక పర్వము.


1. పాండవులు ద్రౌపదీ సహితులై మేరుపర్వతము సేరుట ... ... ... 317
2. భీమాదులును ద్రౌపదియు నిర్జీవులై పడుట. ... 318
3. సారమేయాకృతితోనున్న ధర్మదేవతచే ధర్మరాజు సంభావితుఁడై స్వర్గమెక్కుట. ... 319


## XVIII. స్వర్గారోహణ పర్వము.


1. ధర్మనందనుఁడు నరకములోనున్న బంధువులంజూచి దుఃఖించుట. ... ... 322
2. ధర్మరాజు స్వర్గస్థులైన బంధువులంజూచి సంతోషించుట. ... ... ... 323
3. శౌనకాదిమహామునుల వృత్తాంతము. ... 324

శ్రీ

శుభమస్తు.

# బాలభారతము.

## VIII. కర్ణపర్వము.

### (1) కర్ణుని ప్రథమదిన యుద్ధము.

వైశంపాయనుఁడు జనమేజయున కిట్లనియె. "రాజేంద్రా సంజయుఁడట్లు ధృతరాష్ట్రునకు ద్రోణునిచావెఱింగించి మఱి యుఁ బాలికలనికిం బోయి యాఁదు రెండునాళ్ల సమరంబు సూచి కరిపురికిమగిడివచ్చి, యంతఃపురంబులో నున్నవృద్ధ రాజుంగని డగ్గఱికవెట్టుచు భీమపార్థులచే దుశ్శాసన కర్ణుల కైన చావెఱింగింప, నాయంధనృపతి మహాశోకార్తుండై కర్ణుం దలఁచి,

క. "సంజయ మురభంజనుని ధ
నంజయునిం జీరికిం గొనఁడు కర్ణుండిం
ద్రుం జెనకియైన గెలుతున
నుం జచ్చెన యట్టివాఁడు నీ సంగ్రామమున.."

అని పలుతెఱంగులఁ బలవింపుచుఁ, గొడుకుల గెల్పు [illegible] మనోర్థై[illegible] జలధిపొగ్నులఁ బ్రాణంబులు విడుచుచు [illegible] చెప్పుమన, సంజయుఁ డాతనికి [illegible] మాటలాడి [illegible] యిట్లనియె.

ఉ. "ఆసభలోనఁ గొన్న ఋణమంతయు నీఁగఁగఁగంటి వడ్డితో
బాసకొకింతయుం దొలఁగఁబాఱకు, తీర్చెదనిప్పు నేఁడు, నా
చేసినపుణ్య మెవ్వరును జేయరు, నిన్నిటు సేరఁదెచ్చుటం
జేసివిధాత నాకుఁ గృపసేయుటఁ గానఁగవచ్చెఁ దమ్ముడా"

అని యతని దుశ్చరిత్రంబు లెల్ల నుగ్గడించి, మహోగ్ర కోపనుఁడై యతని మేనవాడి తూపులునించెను. పరస్పర బాణముల నయ్యిరువురు విరథులైరి. దుశ్శాసనుఁడు దోమరంబుగొని నేల కుఱికిదాని భీముని యురంబుపై వైచెను. వాఁడు తనచేతి గదాయుధముచే నాతని మూర్ఛిల్ల సేసి, కదిసి బిట్టడిచి మెడ దొక్కిచంపి,

మ. నరసింహుండసురేంద్రు వ్రచ్చుకరణి న్రౌద్రంబుదగ్రంబుగా
సురమర్త్యుల్గనఁజేరి క్రమ్ము రుధిరమ్ముల్లాసి మైదోయిట
న్వీరవారంగొని త్రావు మెచ్చు జవికి న్నేమ్మిఱ మొగంబు న్భయం
కరరేఖం బొరయంగఁ జల్లికొను నక్కౌరవ్యుఁ జూచున్ బొరిన్.

భీమసేనుఁడట్లు యువరాజగు దుశ్శాసనునింజంపి వక్షంబుగీరి నెత్తురు ద్రావుటంజూచి కౌరవసేనలును, దుర్యోధన కర్ణ కృపాచార్యు లాదివీరులును వెఱగంది ఱిచ్చవడియుండిరి. పార్థుఁడట్లు భీముఁడు తన ప్రతిజ్ఞను నెరవేర్చుటకు సంతోషమంది యుండెను. అంత భీముఁ డెలుంగెత్తి కౌరవు లెల్లవిన,

క. "వినుమేను జేయఁబూనిన
పనులందొకటి గడతేఱెఁ, బాపాత్మునియో
ధనుఁబొరిగొని తలదన్నుదు
నను రెండవ పనియుఁదీర్ప నరిగెద నెలమిన్."

